

Date:
10
December
2024

CSB IAS ACADEMY || Bala Latha Madam || CSB IAS ACADEMY || Bala Latha Madam || CSB IAS ACADEMY || Bala Latha Madam

## జమిలి ఎన్నికలకు ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకే దేశం, ఒకే ఎన్నిక ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపింది.



- గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి రామ్ నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసింది.
- జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సి ఉంటుందని, ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 356, 324, 83(2), 172(1), 83లలో సవరణలు చేయాల్సి ఉంటుందని రామ్ నాథ్ కోవింద్ కమిటీ ప్రభుత్వానికి తెలిపింది.
- 1952లో తొలిసారిగా జరిగిన సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలు రద్దు అవడం వంటి పలు కారణాలతో జమిలి ఎన్నికలు జరగలేదు. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది.
- జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది.

CSB IAS ACADEMY || Bala Latha Madam || CSB IAS ACADEMY || Bala Latha Madam || CSB IAS ACADEMY || Bala Latha Madam